**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేది: 07.06.2026** **సమయం: 19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. మాదకద్రవ్యాలు, ఆయుధాల అక్రమ రవాణాపై తరచుగా ఆపరేషన్లు నిర్వహించాలని, మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు దోహదపడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి అమిత్ షా అన్నారు.
2. భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ - ప్రస్తుతం సుమారు 900 కోట్ల అమెరికా డాలర్లు విలువ కలిగి ఉందని , ఇది వచ్చే 7–8 సంవత్సరాల్లో సుమారు 45 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.
3. అంతర్జాతీయంగా LPG ధరలు గణనీయంగా పెరుగుతున్నప్పటికి, దేశంలోని ప్రజలు ప్రపంచంలోని ఇతర దేశాల కంటే తక్కువ ధరలకే వంటగ్యాస్ ను పొందుతున్నారని ప్రభుత్వం తెలిపింది.
4. దేశవ్యాప్తంగా రాబోయే రెండు నుంచి మూడు రోజుల పాటు విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.

.....................................................

## Amit Shah

మాదకద్రవ్యాలు, ఆయుధాల అక్రమ రవాణాపై తరచుగా ఆపరేషన్లు నిర్వహించాలని, మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు దోహదపడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఈశాన్య రాష్ట్రమైన త్రిపుర సరిహద్దు ప్రాంతాలకు సంబంధించి

బీఎస్ఎఫ్ త్రిపుర ఫ్రాంటియర్ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశానికి అధ్యక్షత వహిస్తూ మంత్రి మాట్లాడుతూ.... అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి జరిగే ఆర్థిక లావాదేవీలు, భవనాల నిర్మాణం, ఆస్తుల అమ్మకాలు, కొనుగోళ్లపై మరింత కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గత ఐదేళ్ల భూ రికార్డులను పరిశీలించాలని కూడా హోం మంత్రి ఆదేశించారు.

........NSD

**JITENDRA-12 YEARS**

భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ - ప్రస్తుతం సుమారు 900 కోట్ల అమెరికా డాలర్లు విలువ కలిగి ఉందని , ఇది వచ్చే 7–8 సంవత్సరాల్లో సుమారు 45 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మంత్రి... స్టార్టప్ రంగం 2014లో సుమారు 400 స్టార్టప్స్ నుంచి ప్రస్తుతం 2.3 లక్షలకు పైగా విస్తరించిందని, ఇవి దాదాపు 25 లక్షల ఉద్యోగాలను సృష్టించాయని పేర్కొన్నారు.

భారత్ చంద్రుడి దక్షిణ ధ్రువానికి సమీపంలో విజయవంతంగా ల్యాండింగ్ చేయడం ప్రజల్లో అంతరిక్ష శాస్త్రంపై ఆసక్తిని పెంచిందని, అలాగే గత మిషన్లు చంద్రుడిపై నీటి అణువుల ఉనికిని నిర్ధారించాయని చెప్పారు. ప్రభుత్వ దీర్ఘకాల లక్ష్యం - కేవలం ఆర్థిక వృద్ధి మాత్రమే కాకుండా, 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని సాధించడానికి సహకరించే ఒక శక్తివంతమైన సమాజాన్ని నిర్మించడం అని మంత్రి అన్నారు.

........NSD

**WORLD FOOD SAFETY DAY**

ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం సురక్షితమైన,పరిశుభ్రమైన ఆహారాన్ని అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా పునరుద్ఘాటించారు. ఈరోజు ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం సందర్భంగా ప్రజలందరూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని, ఆత్మనిర్భర్ భారత్ కు

సహకరించాలని మంత్రి పిలుపునిచ్చారు. మెరుగైన ఆరోగ్యం, బలమైన దేశం కోసం వంటనూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించి, సమతుల్య ఆహారాన్ని అలవర్చుకోవాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సందేశాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తుచేశారు.

కాగా ప్రతి సంవత్సరం జూన్ 7వ తేదీన ఐక్యరాజ్యసమితికి చెందిన ఆహార, వ్యవసాయ సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థలతో పాటు వివిధ దేశాల ప్రభుత్వాలు, విద్యాసంస్థలు, ఇతర భాగస్వాములు కలిసి ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఆహార భద్రతను సంయుక్త హక్కుగా, బాధ్యతగా స్వీకరించేందుకు, సమిష్టిగా కృషి చేసేందుకు ఈరోజు అవకాశం కల్పిస్తుంది.

.....NSD

ఈరోజు 12వ తరగతి పరీక్ష ఫలితాల అనంతర సేవల పోర్టల్‌లో - గుర్తించిన ధృవీకరణ జవాబుల పునర్మూల్యాంకనం కోసం దరఖాస్తులు సమర్పించడానికి చివరి రోజు. ఈ పోర్టల్ అర్ధరాత్రి వరకు అందుబాటులో ఉంటుందని, విద్యార్థులు గడువులోగా తమ దరఖాస్తులను పూర్తి చేసి సమర్పించాలని CBSE సూచించింది.

.....NSD

## EVE INDIA-INDONESIA MEETING

భారత్ – ఇండోనేషియా సంయుక్త కమిషన్ సమావేశం ఈ రోజు న్యూఢిల్లీలో ముగిసింది. ఈ సమావేశానికి భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్, ఇండోనేషియా విదేశాంగ మంత్రి – సుగియోనో - సంయుక్తంగా అధ్యక్షత వహించారు. సామాజిక మాధ్యమంలో చేసిన ఒక పోస్టులో డాక్టర్ జైశంకర్ మాట్లాడుతూ, ఇరు దేశాల మధ్య ఉన్న సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం గత కొన్ని సంవత్సరాల్లో గణనీయంగా బలపడిందని పేర్కొన్నారు. సమావేశంలో రాజకీయాలు, రక్షణ, సముద్ర వ్యవహారాలు, నౌకాయానం, వాణిజ్యం, ఫిన్‌టెక్, ఆరోగ్యం, ఔషధ రంగం, ఎరువులు, కీలక ఖనిజాలు, పర్యాటకం, విద్య, సాంస్కృతిక సహకారం వంటి అనేక అంశాలపై విస్తృత చర్చలు జరిగాయని తెలిపారు.

.....NSD

**GOVT-LPG**

అంతర్జాతీయంగా LPG ధరలు గణనీయంగా పెరుగుతున్నప్పటికి, దేశంలోని ప్రజలు ప్రపంచంలోని ఇతర దేశాల కంటే తక్కువ ధరలకే వంటగ్యాస్ ను పొందుతున్నారని ప్రభుత్వం తెలిపింది. అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా వంటి అభివృద్ధి చెందిన దేశాల ధరలతో పోలిస్తే భారత్ లో వంట గ్యాస్ ధర తక్కువని పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన లబ్ధిదారునికి ఏటా మొదటి నాలుగు రీఫిల్‌లపై మూడు వందల రూపాయల ప్రత్యక్ష సబ్సిడీ లభిస్తుందని, దీనివల్ల వారు 14.2 కిలోల ఎల్‌పీజీ సిలిండర్‌కు 642 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని మంత్రిత్వ శాఖ తెలిపింది.
హోర్ముజ్ జలసంధిలో ఏర్పడిన అంతరాయాల కారణంగా గల్ఫ్ దేశాల నుండి సరఫరా తగ్గడంతో.. ఈ ఏడాది ఫిబ్రవరి, జూన్ మధ్య ఎల్‌పీజీకి ప్రామాణికమైన 'సౌదీ సిపి' దాదాపు 46 శాతం పెరిగిందని, దీనివల్ల 14.2 కిలోల సిలిండర్ సరఫరా వ్యయం 16 వందల రూపాయల పైగా చేరిందని, దీంతో ఈ ధరల పెంపు జరిగిందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. అయితే, ప్రపంచ ఇంధన మార్కెట్ల ప్రభావం నుండి వినియోగదారులకు ఊరట లభించేందుకు పెరిగిన ధరలలో ఎక్కువ భాగాన్ని ప్రభుత్వమే భరించిందని పేర్కొంది. పాకిస్థాన్, నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి పొరుగు దేశాల వంటగ్యాస్ ధరలతో పోలిస్తే.. ఉజ్వల లబ్ధిదారులు చెల్లిస్తున్న వాస్తవ ధర ఇప్పటికీ చాలా తక్కువని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

.....NSD

**PM-SALIM KUMAR**

ప్రముఖ మళయాళం సినీ నటుడు సలీమ్ కుమార్ మరణం పట్ల- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ - తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమంలో చేసిన ఒక పోస్టులో, తన సినీ జీవితంలో విభిన్న పాత్రలను పోషిస్తూ బహుముఖ ప్రజ్ఞతో చిరస్మరణీయమైన నటనతో సలీమ్ కుమార్ ప్రత్యేక గుర్తింపు పొందారని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. నటుడి కుటుంబ సభ్యులు, ఆయన అభిమానులకు మోదీ తమ సానుభూతిని తెలియజేశారు.

.....NSD

**PM-MAJOR BARAK**

మేజర్ అభిలాషా బరాక్ - ఐక్యరాజ్యసమితి మిలిటరీ జెండర్ అడ్వకేట్ ఆఫ్ ది ఇయర్ అవార్డును పొందినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు.

సామాజిక మాధ్యమంలో చేసిన ఒక పోస్టులో, ప్రధాన మంత్రి ... ఈ గౌరవం మేజర్ బరాక్ ఆదర్శప్రాయమైన సేవలకు గుర్తింపుగా మాత్రమే కాకుండా, ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ కార్యక్రమాల్లో భారతదేశం ఎన్నో సంవత్సరాలుగా అందిస్తున్న విశిష్ట సేవలకు కూడా గుర్తింపుగా నిలుస్తుందని చెప్పారు. మేజర్ బరాక్ సాధించిన ఈ విజయం దేశానికి, మానవాళికి సేవ చేయాలనే ఆకాంక్ష కలిగిన అనేక మంది భారతీయ యువతకు, ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. మేజర్ బరాక్ ప్రస్తుతం లెబనాన్‌లోని ఐక్యరాజ్యసమితి తాత్కాలిక దళంలో ఎంగేజ్‌మెంట్ టీమ్ కమాండర్, జెండర్ ఫోకల్ పాయింట్ గా సేవలందిస్తున్నారు.

.....NSD

**REV. DAY IMD WEATHER**

దేశవ్యాప్తంగా రాబోయే రెండు, మూడు రోజుల పాటు విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఇదే సమయంలో, నైరుతి రుతుపవనాలు మరింత ముందుకు సాగుతుండగా, ఉత్తర, మధ్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో వడగాల్పులు కొనసాగుతున్నాయి.

మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని కొన్ని ప్రాంతాలు, తమిళనాడులో మిగిలిన ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలు రానున్న రెండు, మూడు రోజులలో నైరుతి రుతుపవనాల పురోగతికి అనుకూల పరిస్థితులను కలిగి ఉన్నాయని ఆ శాఖ తెలిపింది.

రేపు కర్ణాటక, కేరళ, మాహే, పశ్చిమ బెంగాల్, సిక్కిం ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. అలాగే అండమాన్-నికోబార్ దీవులు, కర్ణాటక, కొంకణ్, గోవా, లక్షద్వీప్, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్, ఈశాన్య రాష్ట్రాల్లో కూడా రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి తెలిపింది. ఢిల్లీ, పంజాబ్, హర్యానా,

చండీగఢ్, పశ్చిమ రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల్లో రాబోయే నాలుగు రోజుల పాటు వడగాలుల పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

.....NSD

**SANJIO DP-1 07.06.2026**

**REV. DAY IMD WEATHER**

**The India Meteorological Department (IMD) has forecast widespread rainfall across the country for next two to three days as southwest monsoon advances while heatwave conditions continue to persist in parts of north and central India.** According to IMD, central Arabian Sea, Maharashtra, Karnataka, Andhra Pradesh, parts of Telangana, remaining parts of Tamil Nadu, southwest Bay of Bengal, north Bay of Bengal and Northeastern states have favourable conditions for the advancement of monsoon during the next two to three days. Coastal Karnataka, Kerala, Mahe, Sub Himalayan West Bengal and Sikkim are expected to experience heavy to very heavy rainfall tomorrow. The weather agency has predicted heavy rainfall over Andaman and Nicobar Islands, Interior Karnataka, Konkan, Goa, Lakshadweep, Tamil Nadu, Puducherry, Karaikal and the Northeastern states tomorrow.

Meanwhile,The Met Department has forecast heatwave conditions over Delhi, Punjab, Haryana, Chandigarh, West Rajasthan and Coastal Andhra Pradesh for the next four days. Northwest India and Central India are likely to experience a rise in maximum temperatures by two to six degree Celsius over the next three days.

**<><>RISHU/AMAN/1331**

**SANJIO DP-I 07.06.2026**

**PM-MAJOR BARAK**

Prime Minister Narendra Modi has congratulated Major Abhilasha Barak on being conferred the UN Military Gender Advocate of the Year Award. In a social media post, the Prime Minister said that the honour is a recognition of Major Barak’s exemplary service and also of India’s longstanding contribution to United Nations peacekeeping efforts. Mr Modi

said that Major Barak's achievement is also an inspiration to countless young Indians, especially the nation's daughters, who aspire to serve the nation and humanity. Major Barak is serving as an Engagement Team Commander and Gender Focal Point within the United Nations Interim Force in Lebanon (UNIFIL).

**<><>AMAN/RISHU/1406**

**SANJIO DP-I 07.06.2026**

**PM-SALIM KUMAR**

Prime Minister Narendra Modi has expressed sorrow at the passing of veteran actor Salim Kumar. In a social media post, the Prime Minister said that the actor made a mark with his versatility and memorable performances across a wide range of roles over the course of his distinguished career. Mr Modi said that his thoughts are with the actor's family and countless admirers in this hour of grief.

**<><>AMAN/RISHU/1411**

**SWATI EP-I 07.06.2026**

**EVE INDIA-INDONESIA MEETING**

India- Indonesia Joint Commission meeting concluded in New Delhi today. External Affairs Minister Dr S Jaishankar and his Indonesian counterpart Sugiono co-chaired the meeting. In a social meida post, Dr Jaishankar said, the Comprehensive Strategic Partnership between both nations has witnessed a strong growth in recent years. He said, the substantive discussions were held on political, defence and security, maritime and shipping, trade, fintech, health, pharmaceuticals, fertiliser, critical mineral as well as tourism, education and cultural cooperation. Both leaders also exchanged perspectives on regional developments, advancing our multilateral coordination and deepening India-ASEAN ties.

Earlier, in his opening remarks, Dr Jaishankar said that the joint commission between both nations is convening after a gap of four years, and it is essential to acknowledge that significant advancements in bilateral relations have been made during this time. He said, India- Indonesia celebrated the 75 years of establishment of bilateral ties last year. <><><>

**AMAN/1604 HRS**

**SWATI EP-I 07.06.2026**

**JITENDRA-12 YEARS**

Union Science and Technology Minister Dr. Jitendra Singh has said the Narendra Modi government has transformed India in the past 12 years into an aspirational nation driven by opportunity, innovation, and self-belief. Speaking to the media, Dr. Singh said, governance reforms, technological democratisation, and citizen-centric policies have fundamentally changed the way people of the country view their future prospects. He said India's space economy, currently valued at nearly 9 billion US dollars, is expected to grow to about 45 billion dollars over the next seven to eight years. The Minister added that the startup ecosystem has expanded from around 400 startups in 2014 to more than 2.3 lakh at present, generating nearly 25 lakh jobs.

Dr. Singh also highlighted that India's successful lunar landing near the Moon's south pole had boosted public interest in science, while earlier missions had provided evidence of water molecules on the Moon. He said strategic sectors such as space and parts of the nuclear ecosystem have been opened to private participation, marking a major policy shift. The Minister said the government's long-term goal is not just economic growth, but building an empowered and aspirational society contributing to the vision of a developed India by 2047. <><><>

**ANAND/1758**

**SANJIO DP-I 07.06.2026**

**WORLD FOOD SAFETY DAY**

Health and Family Welfare Minister Jagat Prakash Nadda today reaffirmed the government's commitment to safe and hygienic food for a healthier future. Sharing a social media post on World Food Safety Day, he urged citizens to adopt healthy eating habits and contribute to building a fit and self-reliant India. He reiterated Prime Minister Narendra Modi's message to reduce cooking oil consumption by 10 percent and embrace a balanced diet for better health and a stronger nation.

Every year on 7th of June, the Food and Agriculture Organization of the United Nations and the World Health Organization, together with national authorities, civil society, academia and Other participants around the world mark World Food Safety Day. The Day highlights food safety as a shared right and responsibility, and serves as a powerful opportunity for

collective action. This year’s theme, From Problem to Solution - Safe Food Everywhere, highlights the importance of ensuring food safety through cleanliness and scientific practices from farm to plate.

**<><>AMAN/1034**

**SANJIO DP-I 07-06-2026**
**GOVT-LPG**

Government today said that Indian households continue to receive cooking gas at among the lowest prices globally despite a sharp rise in international LPG prices. In a statement, the Petroleum and Natural Gas Ministry said that the Indian cylinder is cheaper than in any neighbouring country and far below the price in advanced economies such as the United States, Australia and Canada. It noted that a beneficiary of the Pradhan Mantri Ujjwala Yojana (PMUY) pays 642 rupees for a 14.2-kg LPG cylinder after receiving a direct benefit transfer of 3 hundred rupees on the first four refills annually, while the retail price for a general consumer in Delhi stands at 942 rupees.

The Ministry clarified that the price increased after the Saudi CP benchmark for LPG rose by about 46 per cent between February and June this year as the Hormuz disruption tightened Gulf supply, taking the cost of supplying a 14.2 kg cylinder to over 16 hundred rupees. It underlined that the government has absorbed a substantial part of the increase to shield consumers from the impact of volatile global energy markets.

The Ministry highlighted that the effective price paid by Ujjwala beneficiaries remains lower than cooking gas prices in neighbouring countries, including Pakistan, Nepal, Bangladesh and Sri Lanka.

Highlighting energy security measures during the West Asia crisis, the government said India was among the few countries that managed to keep its energy cargoes moving through the Strait of Hormuz despite severe disruptions in maritime traffic. It said there has been no shortage of petroleum products in the country, and LPG bottling and distribution operations have continued normally.

The ministry further added that domestic LPG production was increased by more than 60 per cent during the disruption period, while supplies were also sourced from countries including the United States,

Canada and Algeria to ensure uninterrupted availability.

**<<<>>> PRIYA/0938**

Today is the last day to submit applications for Verification of Issues Observed and Re-evaluation of Answers on the post-result services portal for Class 12 Examination. In a social media post, the Central Board of Secondary Education said that the portal will remain open until midnight. It asked the students to complete and submit their applications before the deadline.

**SHUKLA MP-I 07.06.2026**

**AMIT SHAH - BORDER**

Union Home Minister Amit Shah has called for a sharper vigil on financial transactions, construction of buildings and sale and purchase of properties along the international borders. The directive came during a meeting chaired by Mr Shah at BSF's Tripura Frontier headquarters regarding the border areas of the northeastern state. Home Minister also directed that an examination of land records of the last five years be conducted. Mr Shah said frequent operations against drug and arms trafficking must be conducted, and the entire chain of contributors to drug trafficking must be dealt with a ruthless approach. He said that ensuring financial discipline in the border districts is the responsibility of the states. Mr Shah directed that collectors and GST officials be trained, and that the Central Board of Direct Taxes (CBDT) conduct a survey on fake currency. Home Minister said that camps must be organised to train people living along the border to tackle the threats of narcotics and firearms and instructed that the presence of 'patwaris' (sentinels), local police and BSF personnel be ensured in these camps.

The meeting underscored that under the leadership of Prime Minister Narendra Modi, the Centre is firmly committed to ensuring the highest standards of security along the international borders while promoting close synergy between central and state agencies for the holistic development and safety of border areas. The meeting was attended by Tripura Chief Minister Manik Saha, Chief Secretary J K Sinha, DGP Anurag Dhankar and other senior officers along with the district magistrates and superintendents of police of all eight border districts.

**PIB/PTI/0418**